# జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్

జాతీయ పట్టణ జీవనోపాధుల సంస్థ అన్ని జిల్లా కేంద్రాల్లోను, పట్టణాలలోనూ లక్ష జనాభా, అంతకు పైగా జనాభా ఉన్న అన్ని పట్టణాలలో అమలు చేయబడుతుంది.

కాంపోనెంట్స్

1. సామాజిక సమీకరణ మరియు సంస్థాగత అభివృద్ధి
2. ఉపాధితో కూడిన నైపుణ్యత శిక్షణా కార్యక్రమాలు
3. స్వయం ఉపాధి పథకము
4. శిక్షణ మరియు సామర్థ్యాల పెంపుదల
5. నిరాశ్రయులకు ఆవాస పథకం
6. పట్టణ వీధి విక్రయదారుల చేయూత పథకము

## సామాజిక సమీకరణ మరియు సంస్థాగత అభివృద్ధి

పేద ప్రాంతాలలో నివసిస్తున్న పేద, నిరుపేద మహిళలను గుర్తించి సంఘటితపరచి సంఘాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సంఘాలు బలోపేతము అయిన తరువాత స్లమ్ స్థాయి సమాఖ్యలు ఏర్పాటు చేసి తగిన శిక్షణ ఇచ్చిన తరువాత పట్టణ సమాఖ్యలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విధంగా ఏర్పాటు చేసిన సమాఖ్యలను మాక్స్ యాక్ట్ క్రింద రిజిస్ట్రేషన్ చేయించి క్రమముగా ఆడిట్‌లను చేయించడం జరుగుతుంది.

## ఉపాధితో కూడిన నైపుణ్యత శిక్షణా కార్యక్రమాలు

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మురికి వాడలలో నివసిస్తున్న నిరుద్యోగ యువతి, యువకులకు శిక్షణతో కూడిన ఉపాధి కల్పించడము, ఉపాధి పొందిన తరువాత ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు వారి సౌకర్యార్థము పట్టణాలలో పోస్ట్ ప్లేస్‌మెంట్ సపోర్టును ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## శిక్షణ మరియు సామర్థ్యాల పెంపుదల

పట్టణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాలు సమాఖ్యలకు పనిచేస్తున్న సిబ్బందికి విడతల వారీగా అవసరానికి తగిన విధంగా సబ్జెక్ట్‌ల పరంగా శిక్షణా కార్యక్రమాలను ఇవ్వడము మరియు క్షేత్ర సందర్శనలకు పంపడము జరుగుతుంది.

## స్వయం ఉపాధి పథకం

పట్టణ ప్రాంతాలలో ఉన్న పేదలు స్వయం ఉపాధి పథకం క్రింద వ్యక్తిగతంగా, గ్రూపుగా వ్యాపారాలును ప్రారంభించి తద్వారా ఆర్థిక స్వావలంబన సాధించుట కొరకు రూపొందించిన పథకము.

వ్యక్తిగత యూనిట్స్ - పట్టణాలలో ఉన్న పేద యువతీ యువకులు.

18 సంవత్సరాల కనీస వయస్సు

యూనిట్ కాస్ట్ రూ. 2 లక్షలు

గ్రూపు యూనిట్స్ - పట్టణ పేద కుటుంబీకులు కనీసం 5 మంది ఉన్న గ్రూపు

18 సంవత్సరాల కనీస వయస్సు

యూనిట్ కాస్ట్ రూ. 10 లక్షలు

## వీధి విక్రయదారులు

పట్టణ ప్రాంతాలలో అసంఘటిత రంగాలలో బ్రతుకు వెళ్లదీస్తున్న వీధి విక్రయదారుల స్థితిగతులను క్రమబద్ధీకరించి వారి హక్కులతో పాటు జీవనోపాధుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం వీధి విక్రయదారుల విధానం 2009 ని రూపొందించి అమలు చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

- వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేయడము
- వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయడము
- వీధి విక్రయదారుల సర్వే
- గుర్తింపు కార్డులను మంజూరు చేయడము
- బ్యాంకు లింకేజి మరియు సామాజిక భద్రత కల్పించడము.
- నిరాశ్రయులకు ఆవాస పథకం
- స్లమ్‌లో నివసించు ఆశ్రయము లేని నిరుపేదలను సర్వే చేసి గుర్తించడము
- పట్టణములలో ఆశ్రయము లేకుండా నివసించు నిరుపేదలకు నివాసం కల్పించుట
- ప్రతి పట్టణములో ఆశ్రయాలు ఏర్పాటు చేయడము
- ప్రతి నివాసాశ్రయంలో 50 నుండి 100 మందికి సరిపోయే విధముగా ఉండవలెను.

## పేదవాళ్ళకు ఇళ్లు (HOUSING FOR POOR)

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని పట్టణాలలో మురికివాడల స్థితిగతులను అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాలతో సమానంగా మెరుగుపరచి మరియు ఆస్థి హక్కుతో కూడిన గృహ సదుపాయం కల్పించడం ద్వారా మురికివాడ రహిత ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి పరచడం.

1. పక్కా గృహవసతి కల్పించి, యాజమాన్య హక్కు కల్పించడం.
2. మౌళిక వసతులు అయిన త్రాగునీరు, పారిశుద్యము, మరుగుదొడ్ల వసతి, రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు కల్పించడం.
3. సామాజిక వసతులు (కమ్యూనిటీ హాలు, ఆరోగ్య కేంద్రము, ప్రాధమిక పాఠశాల, అంగన్‌వాడీ మొదలయిన) కల్పించడం.

## అమలు విధానము

- మురికివాడ రహిత పట్టణాల ప్రణాళిక - మొత్తం పట్టణం ఆధారంగా
- స్లమ్‌లో నివాసము లేకుండా ఉన్న పేదలను సర్వే చేయడము
- స్లమ్‌లో ఉన్న వసతులను సర్వే చేసి క్రోడీకరించడం.